www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 23 జులై 2024

5

తిరుపతి



టిడిఆర్ బాండ్ల మాఫియా భరతం పట్టండి

తిరుపతి టౌన్ : టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సిట్ లేక విజిలెన్స్ విచారణకు ఆదేశించాలని బిజెపి నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ మేరకు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాస్టర్‌ప్లాన్ రోడ్లపేరుతో టిడిఆర్ బాండ్ల ముసుగులో ప్రజాధనాన్ని కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు కన్నం పెట్టిన అప్పటి నగర పాలక సంస్థ కమిషనర్లు, టౌన్‌ప్లానింగ్ కీలక అధికారులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, ఎంఆర్ఒలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను, కొంతమంది కార్పొరేటర్లను జ్యూడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలన్నారు. భూములు కోల్పోయిన బాధితుల తరపున 'పిల్' ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేయనున్నట్లు తెలిపారు.

రాజకీయ వేధింపులపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

స్కీం వర్కర్ల ధర్నాలో కందారపు మురళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు రోజురోజుకూ తీవ్రతరం అయ్యాయని, అధికార టిడిపి నాయకులు గ్రామస్థాయి నుంచి ఈ వేధింపులకు పాల్పడుతూ మహిళలన్న విచక్షణ మరచి వ్యవహరిస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మండిపడ్డారు. రాజకీయ వేధింపులకు పరిష్కారాన్ని జిల్లా కలెక్టర్ వెల్లడించాలన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా తమ మాట చెల్లుబాటు కాలేదని, ప్రస్తుతం తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తాము చెప్పిందే సాగాలని, రాజీనామాలు చేయాల్సిందేనంటూ అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, సంఘమిత్ర, ఫీల్డ్ అసిస్టెంట్లను అధికార పార్టీ అనుయాయులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామంలో అధికార పార్టీ నాయకుడు పి. ఈశ్వర్ రెడ్డి స్థానిక అంగన్వాడీ టీచర్ పై దాడికి పాల్పడ్డారని, లైంగిక వేధింపులకు గురిచేసారని, అక్రమ కేసులు పెట్టారని, తక్షణం రాజీనామా చేసి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనిహెచ్చరించారని వివరించారు. వేధింపులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం దురదష్టకరమని విమర్శించారు. వెంకటగిరి మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో కస్తూరి కష్ణవేణి అనే ఆశా వర్కర్ ఒంటరి మహిళ అని స్థానిక గ్రామ పెత్తందారులు ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, కోశాధికారి కేవన్ ఎన్ ప్రసాదరావులు ప్రసంగిస్తూ తక్షణం మహిళలకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. శ్రీకాళహస్తి మండలంలో 17 మంది సంఘమిత్రలను తొలగించారని, తొట్టంబేడు మండలంలో 11 మందిని రాజీనామాలు చేయమని వత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జయచంద్ర, కార్యదర్శి ఆర్. లక్ష్మి, టి. సుబ్రమణ్యం, ఆర్ వెంకటేశ్, గురవయ్య, వడ్డిపల్లి చెంగయ్య, కె. వేణుగోపాల్, మాధవ్, మునిరాజ, బుజ్జి, రాజేశ్వరి, ధనమ్మ, మురగేశు తదితరులు ప్రసంగించారు.

స్కీం వర్కర్ల ధర్నాలో ప్రసంగిస్తున్న కందారపు మురళి

వేధింపులను సహించం: కలెక్టర్ వెంకటేశ్వర్

గ్రామాలలో చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఇందులో సంశయం లేదని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. గ్రామీణ, మండల స్థాయిలో అధికారులకు గానీ, పార్టీల నాయకులకు కానీ ఉద్యోగులను తొలగించే అధికారం లేదని వివరించారు. సమస్యలు ఏమున్నా నేరుగా తన దష్టికి తీసుకురావాలని, రాజకీయ వేధింపులను సహించేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని బాధితులను ఉద్దేశించి కలెక్టర్ అన్నారు. ధర్నా అనంతరం సిఐటియు నేతలతో పాటు బాధితులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ కు వివరించి వినతి పత్రం సమర్పించారు.

రైలు కూత పెట్టేనా..!

నేడు రైల్వే బడ్జెట్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్‌ను మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ రైల్వే బడ్జెట్‌లోనైనా కొత్తగా రైల్వే ప్రాజెక్టులు, రైళ్లు వస్తాయా, ఉద్యోగులకు ఏమైనా మేలు జరిగే నిర్ణయాలు ఉంటాయా? అని వేచి చూడాల్సిందే. ఎన్నికల తరువాత నూతన ప్రభుత్వాలు పూర్తిస్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టడం ఆనవాయితీ. మధ్యంతర బడ్జెట్‌లో రైల్వేకు పూర్తిగా మొండిచేయి చూపించారు. మరి ఈసారైనా గుంతకల్ రైల్వే డివిజన్‌కు మేలు జరుగుతుందో లేదో మరి.

తిరుపతి రైల్వేస్టేషన్ ఉత్తర, దక్షిణం వైపు అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతి - పాకాల- ధర్మవరం మీదుగా డబుల్ రైల్వే ట్రాక్ వేయాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. ఈ మార్గంలో రైళ్ల రాకపోకల సంఖ్య విపరీతంగా పెరిగింది.ఈ కారణంగా రైళ్ల రాకపోకలతో అవుటర్‌లో గంటల తరబడి రైళ్లను నిలపాల్సి వస్తోంది. తిరుపతి - కాట్పాడి మధ్య డబుల్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలి. తిరుపతి - రేణిగుంట మధ్య మూడో రైల్వే ట్రాక్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. తిరుపతి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసిన వాటిని పున్నప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. తిరుపతి - చిత్తూరు మార్గంలో నడిపే ఎక్స్‌ప్రెస్ రైళ్లను పాకాల జంక్షన్‌లో నిలపాలన్న డిమాండ్ దీర్ఘకాలికంగా ఉంది. కడప-బెంగళూరు మధ్య రూ. 2,706 కోట్లతో చేపట్టిన కొత్తలైన్ నిర్మాణం నత్తనడకన నడుస్తోంది. శ్రీకాళహస్తి-నడికుడి లైన్ నిర్మాణానికి రూ. 2,289 కోట్లతో మంజూరు చేయగా పనులు కొనసాగుతున్నాయి. గుంతకల్లులో ట్రాక్షన షెడ్ నిర్మాణంలో భాగంగా పాక్షికంగా పనులు పెండింగులో ఉన్నాయి.పూర్తయిన భాగాలను వినియోగంలోకి తెచ్చారు. విజయవాడ- గూడూరు మధ్య 3వ లైన్ నిర్మాణానికి 2016-17లో రూ. 3,549 కోట్లతోనూ, అంకోలా-డోన మధ్య కొత్త లైన్‌కు అనుమతులు లభించినా నిధులు విడుదల చేయలేదు. గూడూరు-రేణిగుంట, రేణిగుంట-తిరుపతి సెక్షన్లలో అదనపు లైన కోసం ఇంటెరిమ్ బడ్జెట్టులో అరకొరగానూ 5.50 కోట్లను కేటాయించారు. ధర్మవరం-పాకాల- కాట్పాడి సెక్షనలో డబ్లింగ్, అంకోలా-డోన లైన డబ్లింగ్కు తక్కువ నిధులను ఇచ్చారు. గుత్తి-పెండేకల్లు లైన్ డబ్లింగ్కు గత బడ్జెట్టులో అరకొర నిధులు వచ్చాయి

ట్రాక్ అభివద్ధిపైనే దృష్టి?

మిషన్ రఫ్తార్ కార్యక్రమం కింద రైళ్ల వేగాలను పెంచడానికి కేంద్రం ప్రణాళికను రూపొందించినా, పథకం సరిగా కార్యరూపం దాల్చ లేకపోయింది. గరిష్టంగా 160 కి.మీ.ల వేగంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపడానికి ట్రాక్ రెన్యూవల్, లైన్ల విద్యుద్దీకరణ, సింగిల్ లైన్లను డబ్లింగ్ చేయడం, డబుల్ లైన్లను ట్రిపుల్ చేయడం తదితర చర్యలను చేపట్టారు. కానీ రైల్వే శాఖ 160 కి.మీ.లతో రైళ్లను నడపడానికి గ్రీన సిగ్నల్ ఇచ్చినా అమలులోకి వచ్చేసరికి ఘోరంగా విఫలమయ్యారు. రైళ్ల ప్రమాదాలు పెచ్చుమీరడంతో పలు రూట్లలో ఎక్స్‌ప్రెస్ రైళు,, హంసఫర్ తదితర ప్రీమియం రైళ్ల వేగాలను కూడా గంటకు 130 కి.మీ.లకు తగ్గించేశారు. రైళ్ల వేగాలకు అనుగుణంగా ట్రాక్ నాణ్యతగా లేకపోవడం కారణంగా భావిస్తున్నారు. ఈ వైఫల్యాలను అధిగమించడానికి ట్రాక్ ఇనఫ్రాస్ట్రక్చర్పై రైల్వే శాఖ దృష్టిపెట్టే అవకాశాలు, బడ్జెట్టులో గరిష్టంగా ట్రాక్లకు వెచ్చించే పరిస్థితులు ఉన్నాయి.

ఉద్యోగులకు తాయిలాలు అందేనా..?

రైల్వే ఉద్యోగులు ఎన్నాళ్లనుంచో పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. 8వపే రివిజన కమిషనను ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.పెండింగులో ఉన్న అలవెన్సులను ఇవ్వాలని, రద్దైన అలవెన్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇంటెరిమ్ బడ్జెట్లో కొన్నింటికైనాగ్రీన సిగ్నల్ లభిస్తుందని ఎదురుచూసిన రైల్వేఉద్యోగులకు తీవ్ర నిరాశే ఎదురైంది. కనీసం ఈబడ్జెట్లోనైనా ప్రయోజనాలు కలిగిస్తారా? అని ఎదురుచూస్తున్నారు. అలాగే సీనియర్ సిటిజన్లకు గతంలో రైలుచార్జీల్లో రాయితీ లభించేది. కరోనా కాలం నుంచి వద్ధులకు రాయితీ నిలిపివేశారు. 58 ఏళ్లు దాటిన పురుషులకు రైలు టిక్కెట్టు ధరలో 40 శాతం, స్త్రీలకు 50 శాతం రాయితీని ఇచ్చేవారు. ఆ రాయితీని కనీసం ఈ సారి బడ్జెట్లోనైనా పునరుద్ధరించాలని ఎదురుచూస్తున్నారు.అలాగే జర్నలిస్టుల రాయితీని కరోనా సందర్భంగానే రద్దు చేశారు.

జస్టిస్ వైవీ చంద్రచూడ్ విశిష్టమైన వ్యక్తి : విసి అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్

భారత న్యాయవ్యవస్థలో ఎన్నో సాధ్యం కాని క్లిష్టమైన కేసులకు సమర్ధవంతంగా తీర్పులిచ్చిన విశిష్టమైన వ్యక్తి వైవి చంద్రచూడ్ అని ఎస్వీయు ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల న్యాయవిభాగం ఆధ్వర్యంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ స్మారక కార్యక్రమం సోమవారం సెనెట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారత న్యాయవ్యవస్థలో 16వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ వైవీ చంద్రచూడ్ విశిష్టమైన వ్యక్తి అని కొనియాడారు. జస్టిస్ చంద్రచూడ్ కషి ఈ తరం న్యాయ వాదులు, న్యాయమూర్తులు, న్యాయ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం కొనసాగి జస్టిస్ వైవీ చంద్రచూడ్ రికార్డు సష్టించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల సంక్షేమానికి జస్టిస్ వైవీ చంద్రచూడ్ తీర్పులు దోహదం చేశాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మనదేశ న్యాయవ్యవస్థపై జస్టిస్ వైవీ చంద్రచూడ్ ఇచ్చిన తీర్పులు గాఢమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, ఐదు సంవత్సరాల లా కోర్సు హానరరీ డీన్ ఆచార్య వీఆర్సీ కష్ణయ్య పాల్గొన్నారు.

జేసిఎల్‌కు సిఐటీయు అభినందనలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి జిల్లాలో అనేక సమస్యలపై కార్మికులకు న్యాయం చేసినటువంటి తిరుపతి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ బాలు నాయక్ కి జాయింట్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి కలిగిన సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం ఆధ్వర్యంలో సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

1214ను రద్దు చేయాలని వినతి

మెమో 1214ను రద్దు చేసి, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్ కార్యకలాపాలను పునరుద్ధరించి, వెల్ఫేర్ క్లైమ్ ను అమలు చేయాలని జేసీఎల్ లకు తిరుపతి జిల్లా బిల్డింగ్, అథర్ కన్స్ట్రక్షన్ వర్క్స్ (సిఐటియు) నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 1214 మెమోను విడుదల చేయడంతో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు నిలిచిపోయాయి అన్నారు. దీనిపై వైసీపీ ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన స్పందించలేదన్నారు. కార్మికులు రోడ్లు పైకి వచ్చే నిరసన వ్యక్తం చేశారని, ఈ సందర్భంగా తమ పోరాటానికి జనసేన టిడిపి నాయకులు మద్దతు తెలియజేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే వెంటనే వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇస్తామని గుర్తు చేశారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎస్ వి.వైద్య కళాశాలలో రెండు సంవత్సరముల కాలవ్యవధి పారామెడికల్ (అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కోర్సులకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడుతూ అకడమిక్ ఇయర్ గాను పారామెడికల్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు రెండు సంవత్సరముల ఇంటర్మీడియట్ బై.పీ.సీ.లో ఉత్తీర్ణులైన, ఎం.పీ.సీ.లో కూడా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ డిప్లమా కోర్సులకు అర్హులు అన్నారు. ఎస్ వి వైద్య కళాశాలలో మొత్తం 60 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అర్హులైన తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లోని విద్యార్థిని విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఆగస్టు 6, సాయంత్రం 5 గంటల్లోపు 100 రూపాయలు చెల్లించి పంపించాలన్నారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉన్నాయని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 09440879943ను సంప్రదించాలని కోరారు.

అటవీశాఖ అధికారులు బెదిరిస్తున్నారు..!

గిరిజనుల నిరసన

ప్రజాశక్తి - బాలాయపల్లి : 2005లో ప్రభుత్వం ఇచ్చిన భూములను సాగు చేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు బెదిరిస్తున్నారని మండలంలోని పెరిమిడి గ్రామానికి చెందిన గిరిజనులు సోమవారం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో 20 కుటుంబాలకు సర్వే నెంబరు 522/11-12.523/6లలో ఒక్కొక్కరికి 0.97 సెంట్లు సిజెఎఫ్ఎస్ కింద పట్టాలు మంజూరు చేశారన్నారు. చెట్టు పుట్ట తొలగించుకొని వర్షాధార పంటలు సాగు చేసుకుం టుంటే ఆటవీ శాఖ అధికారులు తమ భూముల ను సాగు చేసుకుంటుంటే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారు పుల్లారావుకు వినతిపత్రం అందించారు. పరిశీలించి తగు చర్యలు చేపడతామని తహశీల్దారు హామీ ఇచ్చారు.

భూములు కోల్పోయాం..నష్టపరిహారం ఇవ్వండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం కడప రహదారి విస్తరణ కోసం భూములు కోల్పోయామని, గత ప్రభుత్వం తమ గురించి పట్టించుకోలేదని, నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని భూబాధితులు వాపోయారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. భూబాధితులు మాట్లాడుతూ రేణిగుంట మండలం కరకంబాడిలోని సర్వే నంబర్ 185/2లో 20 కుటుంబాలు మాజీ సైనికుల నుంచి కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకున్నారు. అయితే జాతీయ రహదారుల విస్తీర్ణంలో భాగంగా ఈ 20 కుటుంబాల వారు ఇళ్లను కోలోపయారు. కనీసం నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించలేదని కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు న్యాయం చేయాలని వేడుకొన్నారు.

ప్రకృతి విపత్తులను ప్రణాళికతో ఎదుర్కొందాం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విపరీతమైన వర్షాలు, వరదలు వంటి ప్రకతి విపత్తులు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోడానికి ముందస్తు ప్రణాళికలతో అధికారులు సన్నద్ధంగా ఉండాలని, ఎలాంటి మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అధికారులతో సమావేశం నిర్వహించి భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ముందస్తుగా ప్రణాళికలతో అధికారులు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నీటి పారుదల శాఖ వారు కరకట్టలు బలహీనంగా ఉంటే ముందుగానే గుర్తించి వాటిని పటిష్ట పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆర్ అండ్ బి అధికారులు బలహీనమైన కల్వర్టు గుర్తించి అవి తెగిపోతే ప్రత్యామ్నాయ మార్గాల ప్రణాళిక ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, డిపిఓ సుశీల దేవి, జిల్లా ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయితీ రాజ్ అధికారులు మధుసూధన్ రావు, విజయ కుమార్, శంకర్ నారాయణ, డిఎఫ్ఓ రమణయ్య, డిఎంహెచ్ఓ డా. శ్రీహరి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : అడిషనల్ కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సమస్యలపై వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. శివజ్యోతి నగర్లో తెలుగుగంగ నీరు సరిగా రావడం లేదని, వరదరాజ నగర్లో బోర్ మరమ్మత్తులు చేయాలని, అక్కారంపల్లెలోని తమ ఇంటి పక్కన గేదెలు మేపడం వలన అపరిశుభ్రత, దోమలు సమస్య వుందని, నెహ్రూ వీధిలో నిర్వహిస్తున్న కెమికల్స్ షాపు వలన అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తదితర ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై నిఘా

మదనపల్లి ఘటనతో ప్రభుత్వం అప్రమత్తం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాత రికార్డులన్నీ దగ్ధమయ్యాయి. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే ఈ ఘటనపై స్పందించి పోలీసులతో విచారణ చేపట్టిన నేపథ్యంలో ఈ ఘటన ఉద్దేశపూర్వకంగానే జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది. ఇందుకు సంబంధించిన చిరుద్యోగులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎలాంటి అగ్ని ప్రమాదాలు, ఫైళ్లు మాయం కాకుండా అప్రమత్తమయ్యింది. ముఖ్యంగా తిరుపతి బాలాజీ రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు, మిగిలిన 16 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై పోలీసులు నిఘా ఉంచారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్‌లను బదిలీచేస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం.

వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో అధికారంలో ఉన్నపుడు డికెటి, ఫారెస్టు, బంజరు, చుక్కలు తదితర అసైన్డ్ భూములతో సహా పక్కాగా 'పట్టా' చేసేసుకుంది. మాజీ మంత్రులు, ఎంఎల్‌ఎలు, బడా నాయకుల కనుసన్నల్లో ఈ భూములన్నీ బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసేసుకున్నారు. కొన్నిచోట్ల మాజీ మంత్రులు 100-150 ఎకరాల వరకు బినామీ పేర్లతో ఆక్రమించుకుని సొంతం చేసుకున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావడంతో భూముల అన్యాక్రాంతంపై దృష్టి సారించింది. ఒక్కో ఫైల్ పరిశీలిస్తే ఒక్కో భూకుంభకోణం వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ఎక్కడ దొరికిపోతామోననే భయంతో తమకు అనుకూలమైన అధికారులు ఉన్నచోట ఫైళ్లను మాయం చేసే పనిలో 'మాజీ'లు ఉన్నారు. ఈ నేపథ్యంలో జరిగిందే మదనపల్లి సబ్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రమాదం. ఓ మాజీ మంత్రి 350 ఎకరాలకు పైగా డికెటి భూమిని కైవసం చేసుకున్నారన్న అనుమానం ఉంది. ఈ నేపథ్యంలో విచారణ జరుగుతున్న సమయంలో మదనపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాత రికార్డులు దగ్ధం కావడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర డిజిపినే మదనపల్లి ఘటనపై రంగంలోకి దిగి విచారించాలని ఆదేశించినట్లు సమాచారం. అత్యంత విలువైన భూములున్న తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి, సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సంబంధించి విచారణ పూర్తయ్యేంత వరకూ ఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో గస్తీ ఉంచారు. ఫైల్స్ భద్రంగా ఉంచాలని ఆదేశించారు. ఏమైనప్పటికీ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్ని చోట్ల 'రెడ్ అలర్ట్' ప్రకటించడం చర్చనీయాంశమయ్యింది.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్య: వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి - సత్యవేడు: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జె సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. సత్యవేడు మండల కేంద్రంలోని లోని పలు పురుగు మందుల దుకాణాలను సత్యవేడు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జె సుబ్రహ్మణ్యం , మండల వ్యవసాయ అధికారి ఆర్ మురళితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. పలు పురుగు మందుల దుకాణం లోని రికార్డులు సరిగా లేని సుమారు రూ.2,12,327లు విలువ చేసే పురుగు మందులను, రూ.7085 విలువ చేసే విత్తనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు డీలర్లను విధిగా అనుమతి ఉన్న చోటు నుంచి మాత్రమే పురుగు మందులను కానీ, విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ విధిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. కలుపు మందులు విక్రయించే టప్పుడు రైతుతో పూర్తి వివరాలు తీసుకుని సరైన మందులు ఇవ్వాలన్నారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని లేని పక్షంలో లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేసి క్రిమినల్ చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

పీజీ పరీక్షా కేంద్రం తనిఖీలో విసి

ప్రజాశక్తి - క్యాంపస్ :

మాస్ కాపీయింగ్‌కు పాల్పడినా, చరవాణి, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు తీసుకువచ్చినా కఠిన చర్యలు తీసుకుంటా మని విసి ఆచార్య సిహెచ్ అప్పారావు హెచ్చరించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పీజీ ఎంఏ, ఎం కామ్, ఎంఎస్సి విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సైన్స్ కళాశాలలోని ప్రిన్సిపల్ భవనంపై ఉన్న పరీక్షా కేంద్రాన్ని విసి ఆచార్య సిహెచ్ అప్పారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం భవనంలోని పరీక్ష కేంద్రాన్ని కూడా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా తరగతులు హాజరై, శ్రద్ధగా పాఠాలు విని, సబ్జెక్టుపై పరిజ్ఞానాన్ని పెంచుకొని పరీక్షలు అర్థవంతంగా, సమర్ధవంతంగా ప్రశాంత వాతావరణంలో రాయాలన్నారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకుండా చూడాలని ఇన్విజిలేటర్లను, పరీక్షా కేంద్రం కోఆర్డినేటర్లను, ప్రిన్సిపాల్ లకు సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, పరీక్ష కేంద్రంలో సరైన వెలుతురు, ఉండేలా చూసుకోవాలన్నారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడినా, చరవాణి, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు తీసుకువచ్చినా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. వీసీ వెంట పరీక్షలు డీన్ ఆచార్య కిషోర్ ఉన్నారు.

శ్రీవారి అక్టోబర్ కోటా ఆర్జితసేవలు విడుదల

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని అన్ని సేవలలో దర్శించుకునే భాగ్యం టీటీడీ కల్పిస్తోంది. దీనిలో భాగంగానే సోమవారం ఉదయం 10గంటలకు అనేక సేవా టికెట్లను ఆన్లైన్ లో అందుబాటులో ఉంచింది. దీనిలో భాగంగానే సోమవారం అక్టోబర్ కోటాకు సంబంధించిన శ్రీవారి కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత సేవ, బ్రహ్మోత్సవం టికెట్లతో పాటు అక్టోబర్ 2024 నెల కోటాకు సంబంధించి సహస్ర దీపాలంకరణ, శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను ఉదయం 10గంటలకు టీటీడీ ఆన్ లైన్ వెబ్ పోర్టల్ లో అందుబాటులో ఉంటాయి. శ్రీవారి భక్తులు ఈ సేవల టికెట్లను పొందవచ్చని భక్తులకు టిటిడి తెలిపింది.

అక్టోబర్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణ టికెట్ల కోటాను జులై 23న ఉదయం 10గంటలకు విడుదల చేస్తుంది. శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించి అక్టోబర్ నెల ఆన్ లైన్ కోటాను జులై 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వయోవద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబర్ నెల ఫ్రీ స్పెషల్ దర్శనం టికెట్లకోటాను జులై 23వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో రిలీజ్ చేస్తారు. టిటిడి వెబ్‌సైట్ ద్వారా భక్తులు శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి కోరుతుంది.

స్వర్ణాంధ్ర భారతి విద్యార్థుల ప్రతిభ

సైన్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభ చూపి సర్టిఫికెట్లు అందుకున్న శ్రీ స్వర్ణాంధ్ర భారతి విద్యార్థులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం మాలవ్య నగర్‌లోని శ్రీస్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 35 మంది విద్యార్థులకు 11 మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ అకాడమీ వారి ఐఈఓ మొదటి దశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నవ కోటి నాయుడు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులను పోటీ పరీక్షల్లో ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సునీల్ రాజ్ , హరికృష్ణ , సింధు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టిఎల్ఎం బోధన ద్వారా నైపుణ్యం: డివైఇఓ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టిఎల్ఎం ఉపయోగించి విద్యా బోధన ద్వారా విద్యార్థులు నైపుణ్యం పెంచుకుంటారని తెలిపారు. పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మెయిన్ స్కూలులో జాతీయ విద్యా విధానం 'శిక్షా సప్తాహ'ను సోమవారం నిర్వహించారు. మొదటి రోజు టి ఎల్ ఎం ప్రదర్శన బోధన, సభ్య సామగ్రి మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎమ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎల్ఎం తయారీలో విద్యార్థులకు మక్కువ చూపించి విద్యపై మంచి ఆసక్తి చూపాలన్నారు. వాటి ద్వారా మంచి నైపుణ్యాలు పెంపొందించుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమల రాజు. బాలసుబ్రమణ్యం, ఎంపీయుపి మెయిన్ స్కూల్ ప్రథమ ఉపాధ్యాయులు మురళీకృష్ణ. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించండి

ప్రజాశక్తి - సత్యవేడు: బైపాస్‌రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ సీఎం ముఖ్య కార్యదర్శికి, ఆర్అంబి ముఖ్య కార్యదర్శికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం వినతిపత్రం అందించారు. అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రద్యుమ్నని, రాష్ట్ర ఆర్అండ్‌బి కార్యాలయంలో కార్యదర్శి కాంతిలాల్ దండే ని ఎమ్మెల్యే కలుసుకొని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 ఏళ్లుగా తమ సత్యవేడు నియోజకవర్గ ప్రజలు ఈ దాసుకుప్పం రోడ్డు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ రోడ్డుకు సంబంధించి ఇప్పటికే సర్వే పనులు పూర్తయినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వారికి వివరించడంతో పాటు, రోడ్డు ఆవశ్యకతను క్షుణ్ణంగా తెలిపారు.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఎస్వీ యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవిద్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభ చాటు కున్నారు. బియస్సీ కంప్యూటర్స్ గ్రూప్ లో ఆర్.మౌనిక 9.73, జి.కుముదవల్లి 9.68, సిజిపిఏ మార్కులు, బీకాం కంప్యూటర్స్ గ్రూపులో ఎస్ యశోద 9.63, కె.దివ్య 9.60, ఎస్.నదియ 9.60, ఎస్.పూజ 9.40 సిజిపిఏ శాతం మార్కులను సాధించారు. ఈ ఫలితాలలో 96 మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించినట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యం తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ ఎం. మాణిక్యం అధ్యాపకులు అభినందించారు.

రేపటి నుంచి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవళ్లీ, దేవసేన సమేత కుమారస్వామి ఆలయంలో ఈ నెల 24 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో సోమవారం ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, తనిఖీదారు సుదర్శన్, సూపరింటెండెంటు నాగభూషణ్ యాదవ్, అనుబంధ ఆలయాల ఇన్‌ఛార్జి లక్ష్మయ్య, ఆలయ వేద పండితులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డివి కపట నాటకాలు: టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 'ఇన్నాళ్లూ రాష్ట్ర ప్రజలకు చీకటి పాలనను అందించి, అధికారం కోల్పోగానే నీతి కబుర్లు చెబుతున్న జగన్ రెడ్డివి కపట నాటకాలు' అని టిడిపి బిసి విభాగం నాయకులు సోమవారం విమర్శించారు. గడచిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలు చేసి, కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని ప్రయత్నించడం తగదు అని టిడిపి బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు విమర్శించారు. జగన్ రెడ్డికి దమ్ముంటే తన బాబాయ్ హత్య కేసు సత్వర పరిష్కారం కోసం ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైసిపికి చెందిన వారిని అంతమొందించారని రాజకీయ హత్యలు చేస్తున్నారని ఆరోపిస్తున్న జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హతుల పేర్లు ప్రకటించాలని సూచించారు. మిన్నల్ రవి, నెమకల్లు బుజ్జి, కోట చంద్రశేఖర్, మునిరాజా యాదవ్, వింజగుంట సునీల్, శివ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సులేమాన్, షేక్ జిలానీ పాల్గొన్నారు.

'చెవిరెడ్డి మాయమాటలు మానుకోవాలి'

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాయ మాటలు, మతిభ్రమితం లేని మాటలు మానుకుంటే మంచిదని రామచంద్రాపురం మండల టిడిపి నాయకులు హితవు పలికారు. సోమవారం ఆరెస్సీపురం మీడియా కేంద్రంలో టిడిపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని పైన పోలింగ్ మరుసటి రోజు చేసిన హత్యా ప్రయత్నం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతున్న సమయంలో మూడు రోజులుగా అతని కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు కానున్నాడని తెలుసుకొని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల దృష్టిని మరల్చటానికి వరుస ప్రెస్ మీట్ లు పెట్టి ఆగ్రహించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సి కాల్ పల్లి సర్పంచ్ వినీల దయాకర్ రెడ్డి టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోరా హరిప్రసాద్, కె రామిరెడ్డి, లక్ష్మ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వేదాంత రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌కు మధ్యాహ్న భోజనం కొనసాగించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలో ఇంటర్ చదివే విద్యార్థులకూ మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆఫీసులో ఆ సంఘం ముఖ్య నేతలతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ప్రవీణ్, సభ్యులు వినయ్, ఓం రాజ్, సూర్య, నాయకులు పాల్గొన్నారు.

బ్యాటరీ వాహనాలకు తుప్పు

- డ్రైవర్లు లేక నిరుపయోగంగా వాహనాలు
- లక్షల రూపాయల ధనం వృథా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పారిశుధ్య పరిరక్షణలో భాగంగా చెత్తను తీసుకెళ్లేందుకు గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి బ్యాటరీ వాహనాలను కొనుగోలు చేసి మున్సిపాల్టీకి అందించారు. ఈ వాహనాలను నడిపేందుకు సరైన డ్రైవర్లు లేకపోవడంతో వీటిని మూలన పడేశారు. దీంతో వెచ్చించిన లక్షల రూపాయల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరైంది. మూలన పడేయడంతో తుప్పు పట్టి నిరుపయోగంగా మారుతున్నాయి..

గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో స్వచ్ఛ భారత్‌లో పారిశుధ్య లోపం లేకుండా ఉండేందుకు స్వచ్ఛ భారత మిషన్ కింద ప్రతి మున్సిపాల్టీ ఇంటింటికి చెత్త సేకరించేందుకు 13 బ్యాటరీ వాహనాలను పుత్తూరు మున్సిపాలిటీకి మంజూరు చేసింది. వీటిని అప్పటి మంత్రి ఆర్‌కె రోజా అట్టహాసంగా ప్రారంభించారు. అయితే ఒకటి రెండు రోజులు మాత్రం రెండు వాహనాలను వినియోగించారు. ఆ తర్వాత వాహనాలు సరిగా లేకపోవడంతో మూలన పడేశారు. ఇలాంటి వాహనం సిమెంటు రోడ్డు లేని చోట మట్టి రోడ్లో, గుంతలు మిట్టలు ఉన్నచోట సులభంగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉంది. చెత్త కుప్పలు ఎక్కడ వున్నా అక్కడికి వాహనాన్ని తీసుకెళ్లేందుకు సులభంగా వుంటుందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. అయితే ఈ బ్యాటరీ వాహనాలు ప్రస్తుతం డ్రైవర్లు లేకపోవడంతో నిరుపయోగంగా వున్నాయి. దీనికి తోడు వాహనాలు సైతం సరైన రీతిలో లేకపోవడంతో వాహనాలను మూలన పడేశారు. ఇలాగే ఉంటే పూర్తిగా తుప్పు పట్టి పోయి పనికి రాకుండా పోతుందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బ్యాటరీ ఆటో వాహనాలను 13 వార్డుల్లో తిప్పేందుకు డ్రైవర్లను ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వమే డ్రైవర్లను నియమించాలి

బ్యాటరీ వాహనాల సక్రమంగా లేవు. వాటికి సంబంధించిన డ్రైవర్లను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. డ్రైవర్లు లేక వాటిని ఉపయోగించడం లేదు.

- కెఎల్ఎంఎన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్.

ఆటో స్టాండ్ ప్రారంభం

మాట్లాడుతున్న సిఐటియు కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సిఐటీయూ ఆధ్వర్యంలో సూళ్లూరు పేట వినాయక గుడిసెంటరు వద్ద ఆటో స్టాండ్‌ను సోమవారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘ అధ్యక్షుడు టి సుబ్బారావు ఈ సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆటో రిక్షా కార్మికులు తప్పని సరిగా యూనిఫామ్, బ్యాడ్జి ధరించాలని, మత్తు పదార్థాలు సేవించకూడదని, తన కుటుంబానికి, ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని హితవు పలికారు. తిరుపతి జిల్లా భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్ ఆల్లయ్య మాట్లాడుతూ కార్మికు లు కలిసికట్టుగా ఉండాలని సిఐటియు చేసే కార్మిక పోరాటాలలో ఆటోరిక్షా కార్మికులకు సంఘీ భావంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే సాంబ శివయ్య, చంద్రశేఖర్, సుధాకర్, రియాజ్, కరీం, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా పి బాలజి, కార్యదర్శిగా యస్‌కె ఫయాజ్, ట్రెజరర్‌గా యస్ మణి, ఉపాధ్యక్షుడుగా యస్ హరి, కార్యదర్శిగా పి రఘును ఎన్నుకున్నారు.

ఇన్‌ఛార్జి ఉపకులపతికి అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావును డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం నేతలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు రకాల సమస్యల గురించి, భవనాలు, క్రీడ ప్రదేశాలను గురించి విన్నవించుకున్నారు. డిగ్రీ కళాశాలలతో విశ్వవిద్యాలయం అధికా రులు సమన్వయంతో అభివృద్ధి పథంలో తీసుకు రావ డానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహులు, నరసింహ వర్మ, పి సుజన, తమటం రామ చంద్రారెడ్డి, మన్యం నరసింహులు, భాస్కర్ రాజు, పాల్గొన్నారు.

తిరుపతి పర్యాటక అభివృద్ధికి కమిటీ వేశారా?

- పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: 'తిరుపతి పర్యాటక అభివృద్ధికి కమిటీ వేశారా?' అని ఎంపీ గురుమూర్తి పార్లమెంటు సమావేశాల్లో ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాల్లో భాగంగా సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో తిరుపతి ఎంపీ మాట్లాడుతూ అంతర్జాతీయ పర్యాటకం అభివృద్ధి చేసేందుకు విస్తారమైన వనరులు ఉన్న కారణంగా తిరుపతిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ కీలకమైన భాగస్వామ్యులు, వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ఐఐఎం బెంగళూరు తోపాటుగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో కూడిన సహకార కమిటీని ఏర్పాటు చేసిందా.. అలా అయితే దాని వివరాలు కాకపోతే, దానికి కారణాలు తెలుపండి?' అంటూ ప్రశ్నించారు. అందుకు సమాధానంగా కేంద్ర పర్యాటక శాఖామంత్రి గజేంద్ర సింగ్ షేఖావత్ సమాధానం ఇస్తూ ఇప్పటి వరకు పర్యాటక మంత్రిత్వ శాఖ కింద అలాంటి కమిటీ లేదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం, స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ పథకాలు జాతీయ స్టీరింగ్ కమిటీ,సెంట్రల్ సాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ, మిషన్ డైరెక్టరేట్ ఏర్పాటుకు నిబంధనలు ఉన్నాయని వారు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు , వాటాదారుల సహకార ఇన్‌పుట్‌లు తీసుకుంటామన్నారు. అందులోనే మరో ప్రశ్నకి సమాధానంగా తిరుపతితో సహ భారతదేశం మొత్తం సమగ్రంగా ప్రమోట్ చేయడానికి మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోందని ప్రస్తుతానికి పర్యాటక గమ్యస్థానమైన తిరుపతికి స్వదేశ్ దర్శన్ 2.0 లేదా ప్రసాద్ పథకాల కింద మంజూరు చేసిన ప్రాజెక్టులు ఏమి లేవని తెలిపారు.

సేంద్రీయ వ్యవసాయంతో అధిక లాభం

ప్రజాశక్తి - బాలాయపల్లి : సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పండ్లు తోటలో పెంచడం వల్ల రైతుకు లాభంతో పాటు ఆరోగ్య వంతమైన పండ్లు ఉత్పత్తి చేసుకోవచ్చని వెలుగు ఇన్ ఛార్జ్ ఏపిఎం శ్రీను పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న స్త్రీ శక్తి భవనం వద్ద సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో మోడల్ న్యూట్రిట్ గార్డెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలని చెప్పారు దీంతో పంట దిగుబడి అధికంగా వస్తుందని తెలియజేశారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ మృత్యుంజయరావు,సిబ్బంది పాల్గొన్నారు.

వైభవం అగ్నిగుండ మహోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి అగ్నిగుండ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి శ్రీకాళహస్తి వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సుమారు నాలుగు వేల మంది భక్తులు అగ్నిగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వీఎస్ఎన్ మూర్తి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

గంగాప్రసాద్ ను కలిసిన గాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రముఖ రాజకీయ వేత్త, దిగ్గజ కాంట్రాక్టర్ కొండేపాటి గంగాప్రసాద్ ను తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు సూళ్లూరుపేటలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. తొట్టంబేడు పరివాహక పెళ్లకూరు మండలం లోని కలవకూరు, చింతపూడి, లక్ష్మ నాయుడు కండ్రిగ, పసుపు కండ్రిగ పలు గ్రామాల్లో ని సమస్యలను పరిష్కరించాలని కోరగా, అసెంబ్లీ సమావేశాల అనంతరం తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గంగా ప్రసాద్ హామీ ఇచ్చారు. తానంకి నాని పాల్గొన్నారు.

హత్యాయత్నం తప్పని ఒప్పుకోండి: ఈశ్వర్ రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీపై జరిగిన హత్యా యత్నాన్ని ఒప్పుకోవాలని టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి చెవిరెడ్డి కుటుంబానికి సూచించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని కాంక్షిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి సహకరించాల్సింది పోయి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తూ వైసీపీ క్యాడర్ ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిపై హత్యా ప్రయత్నాన్ని ఒప్పుకుంటే తామే నాని ద్వారా కేసు వెనక్కు తీసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై 307 కేసు నమోదు కావడంపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. తమ క్యాడర్ శాంతియుతంగా వ్యవహ రిస్తున్నా రెచ్చగొట్టే ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిం చారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎలా నిందారోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలు ఓటు ద్వారా ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షులు ఈశ్వరయ్య, మీడియా కోఆర్డినేటర్ పెరుగు భాస్కర్ రెడ్డి, పార్లమెంటు యువత నాయకుడు సుధాకర్, రామంజేరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : డిఈవో ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నారు. రూరల్ మండలంలోని గొల్లపల్లి హైస్కూలులో సోమవారం స్కౌట్స్ అండ్ గైడ్ శిక్షణ అందించారు. పుత్తూరు గొల్లపల్లి జడ్పీ హైస్కూలుకు చెందిన 3 స్కౌట్ యూనిట్లు, రెండు గైడ్ యూనిట్లు ప్రవేశ శిక్షణ ముగించుకున్నాయి. గొల్లపల్లి జెడ్పి హైస్కూల్ స్కౌట్ మాస్టర్ ఏ గోపికృష్ణ, ఏ నరసింహులు, వి చంద్రశేఖర్, గైడ్ కెప్టెన్ కే హేమావతి, ఎం రాధిక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, సమాజ సేవలను, ఇతరుల పట్ల దయాగుణం అలవరుచుకోవాలని సూచించారు. అన్నిట్లోనూ స్కౌట్ అండ్ గైడ్స్ సహకరిస్తుందని విద్యార్థులకు స్కౌట్ అండ్ గైడ్స్‌ను ఉపయో గించుకోవాలని సూచించారు. జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చిన్నతనం నుండి మంచి విషయాలను శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందడానికి సమాజ సేవలో భాగం పంచుకోవడానికి, ఇతరుల పట్ల సేవా కార్యక్రమాన్ని నిర్వహించడానికి చాలా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఆ తర్వాత విద్యార్థులు తమ వంతుగా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి క్లీన్ అండ్ గ్రీన్‌ని పరిసరాల పరిశుభ్రత సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

క్రైం న్యూస్

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - సత్యవేడు: టిప్పర్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. సత్యవేడు పట్టణంలోని ఉలవ చేను కాలనీలో ఉమ (31) కుటుంబం నివసిస్తోంది. ఈ నేపథ్యంలో పట్టణంలో పనులు ముగించు కొని భర్త ప్రేమ్ నాథ్ భార్య ఉమతో కలిసి స్కూటీపై ఇంటికి బయలు దేరారు. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ వద్ద వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన టిప్పరు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ద్విచక్ర వాహనం కింద పడడంతో వెనుక కూర్చున్న ఉమ తీవ్ర గాయాలు పాలైంది. ఈ నేపథ్యంలో గాయపడిన ఉమను సత్యవేడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించి ఉమ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు వున్నారు. స్థానిక ఎస్ఐ వీరాంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భాకరాపేట ఘాట్ రోడ్డులో లోయలో పడ్డ లారీ

ఒకరు మృతి, డ్రైవర్ పరిస్థితి విషమం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి) : మండల పరిధిలో భాకరాపేట ఘాట్ రోడ్డులో లారీ అదుపు తప్పి 20 అడుగుల లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో క్లీనర్ అల్తాఫ్(30) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ అబ్దుల్‌కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా వుంది. లారీ మధ్యప్రదేశ్ నుంచి ముగ్గుపిండి లోడ్డుతో తిరుపతికి వస్తుండగా మార్గమధ్యంలో భాకరాపేట ఘాట్ రోడ్డును సమీపించగానే లారీ అదుపు తప్పి ముందు వెళుతున్న లగేజీ ఆటో, ఇన్నోవా కారును ఢీ కొంది. కారు సైతం 30 అడుగుల దూరంలో లోయలో పడింది. లారీ నుజ్జు నుజ్జు అయింది. కారులో ఉన్న ముగ్గురికి గాయాలు కాగా, లగేజీ ఆటోలో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ట్రాక్టరును లారీ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏర్పేడు మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఏర్పేడు మండలంలోని పల్లం గ్రామం దగ్గరలో పల్లం – శ్రీకాళహస్తికి వెళ్లే రహదారిలో మధ్యప్రదేశ్‌కి చెందిన డ్రైవర్ రోహిత్ కుమార్ నిర్లక్ష్యం కారణంగా లారీ ట్రాక్టర్‌ను ఢీకొంది. ట్రాక్టర్లో వెనుక కూర్చున్న చింతలపాలెం గ్రామానికి చెందిన మహేష్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి వెంకటేష్‌కి కుడి మోచేయికి గాయాలు అయ్యాయి. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బిఎస్ఎన్ఎల్ మేళా

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ రూరల్, సత్యవేడు రూరల్ మండలాల ప్రజల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డ్ వినియోగదారుల సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ ఫ్రీ సిమ్ మేళాను రేపు ఉదయం10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ అధికారి వీర రాఘవులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్ఎన్ఎల్ 3జి సిమ్ నుండి 4జి సిమ్‌కు మారడానికి, బిఎస్ఎన్ఎల్ కొత్త సిమ్ కార్డులు తీసుకోవడానికి, ఇతర నెట్ వర్క్‌ల నుండి బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్‌కు మారడానికి చుట్టుపక్కల ప్రజల సౌకర్యార్థం మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వరదయ్యపాలెంలో పోస్ట్ ఆఫీస్ పక్కన బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద, బుచ్చినాయుడు కండ్రిగ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈ మేళా నిర్వహిస్తామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇసుకను అందుబాటు లోకి తీసుకురావాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: భవన నిర్మాణ కార్మికు లకు ఇసుకను అందుబాటు లోకి తీసుకురావాలని గూడూరు భవన నిర్మాణ కార్మిక నాయకులు పుట్టా శంకరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్కువ ధర కీ ఇసుకను ప్రజలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సూళ్లూరుపేట లో ఉన్న ఇసుక రీచ్ పాయింట్ నుండి ట్రాక్టర్ ట్రక్కు ఇసుక 6 వేల రూపాయలు అవు తోందన్నారు. ఇసుక అధిక ధరల వలన కొత్తగా భవనాలు నిర్మించడం లేద న్నారు .అందువలన భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక వారి జీవనం అగమ్య గోచరంగా ఉందన్నారు. గూడూరు నియోజకవర్గంలో కోట, వాకాడు, చిట్టమూరు , గూడలి , ఇసుక రీచ్ పాయింట్‌లలో ఒక ట్రాక్టర్ ట్రక్కు ఇసుక 3 వేల రూపాయలకు విక్రయిస్తే కొత్త భవనాలు నిర్మిం చుకుంటారన్నారు.

ఎస్వియూ పూర్వవిద్యార్థులైన వర్సిటీ పాలకులకు సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థితికి చేర్చింది ఎస్వీయూ ప్రధాన గ్రంథాలయమని ఇన్‌చార్జి వీసీలు ఆచార్య అప్పారావు, ఆచార్య విజయ భాస్కర్ రావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు లు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదువుకుని ఇటీవల వివిధ విశ్వవిద్యాలయాల్లో పాలకులుగా నియమితులైన ఆచార్యులను ఎస్వీయూ లైబ్రేరియన్ ఆచార్య కె. సురేంద్ర బాబు ఆధ్వర్యంలో సోమవారం లైబ్రరీ సెమినార్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది, వివిధ విభాగాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు చెవిరెడ్డిది: వైసిపి

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిది క్షమాపణలు చెప్పే కుటుంబం కాదని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం క్షమాపణలు చెప్పాల్సిన పరిస్థితి లేదని, వైసిపి తుమ్మలగుంట డివిజన్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్ టిడిపి నాయకులకు తేల్చి చెప్పారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో వైయస్సార్ హయాంలో అభివృద్ధి జరగలేదని మాట్లాడడం సబబు కాదన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా 972 కోట్ల రూపాయలతో 6 వేల రకాల పనులు చేసి అభివృద్ధి చేశారని, టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. తాను 15 సంవత్సరాలుగా టిడిపిలో కొనసాగానని, కార్యకర్తను ఆదుకోవడంలో ఆ పార్టీ విఫలమైందన్నారు. తాము ప్రజల కోసం పనిచేశామన్నారు. 'సాధారణంగా కేసు నమోదు అయితే యాంటిసిపేటరీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోరా?' అని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ దరఖాస్తు చేసుకుంటే తప్పు చేసినట్టేనా అని ప్రశ్నించారు. అత్యంత ప్రమాణాలు కలిగిన స్విమ్స్ పులివర్తి నానికి ఇచ్చిన రిపోర్టులను తప్పుపట్టడం దురదృష్టకరమన్నారు. 2014-19 మధ్యకాలంలో ఎమ్మెల్యేగా కొనసాగిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై అప్పటి టిడిపి ప్రభుత్వం 88 కేసులు పెట్టి నెలలపాటు జైల్లో ఉంచారన్నారు. పాకాలలో ఒకవేళ కవ్వింపు చర్యలే వైసిపి క్యాడర్ చేసి ఉంటే పోలీసు కేసు పెట్టాలి గాని, భౌతిక దాడులకు దిగడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వరాలరెడ్డి, కార్తీక్, కుమార్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
A.S.No. 34 OF 2023

E.Lokama Naidu,
S/o Late EJayarama Naidu, ... Appellant
Vs.
V.Gangadhara Gupta,
S/o V.Venugopal Chetty, ... Respondent

APPEAL SUMMONS TO THE RESPONDENT THROUGH PAPER PUBLICATION

RESPONDENT ADDRESS :
V.Gangadhara Gupta, S/o V.Venugopal Chetty, residing at D.No.83, Theertha Katta Street, Tirupati, Tirupati District.

Please take Appeal Summons that the above Appeal Suit is posted to **14-08-2024** for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10:30 A.M. or else you will be set exparte and the case will be proceeded in your absence.

Date of Hearing : 14-08-2024.
Y.VENKATESWARA RAO, M.A, L.L.M,
ADVOCATE, TIRUPATI,
Cell No.9440179591.

CASE SUMMONS
IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: VENKATAGIRI
C.C. No.137 OF 2021

Maddu Venu Gopal ....Complainant
VS
Manchi Mahesh @ Uma Mahesh ....Accused

SUMMONS TO ACCUSED BY WAY OF SUBSTITUTE SERVICE

Manchi Mahesh@ Uma Mahesh,S/o Krishnaiah, Business, Residing at D.No.211,Ward no.23, Mulasali street, Venkatagiri Town&Mandal, Tirupathi District.

Whereas the Complainant has instituted a case against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall be accompanied by some other person able to answer all such questions on the date 19-09-2024 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.

Hearing date: 19-09 -2024
V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE , VENKATAGIRI,
CONTACT NO:9985398129.

CASE SUMMONS
IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: VENKATAGIRI
D.V.C. No. 4 OF 2021

Cheekurthi Geethanjali ....Petitioner/Aggrieved person
VS
Cheekurthi Subhashini .... Respondent no.2

SUMMONS TO RESPONDENT NO.2 BY WAY OF SUBSTITUTE SERVICE

Cheekurthi Subhashini, W/o Bhanu Chandra, Residing at Thimmalagunta Village,Chapalapalli Post, Dakkili Mandal,Tirupathi District.

Whereas the petitioner has instituted a case against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall be accompanied by some other person able to answer all such questions on the date 13-09-2024 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.

Hearing date: 13-09-2024
V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE , VENKATAGIRI,
CONTACT NO:9985398129.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
EP No.31/2018 in OS No.403/2009

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Rep. by its Manager / Foreman ..Decree Holder
AND
M.Subramanyam Naidu & Others ..Judgement Debtors

JDR No.2: Mr.M.Reddeppa Naidu, S/o.M.Venkata Subbaiah Naidu, D.No.1-10, Srinivasapuram, Backside of petrol bunk, Tiruchanur Road, Tirupati, Chittoor Dist. Now Tirupat District

JDR No.7: Mr.K.Bhaskar Naidu, S/o.K.Peddaiah Naidu, Flat No.102, 1st Floor, Varjrakavacha Enclave, Sri Lakshmi Srinivasa Nagar, Grand World Road, Beside Upadyaya Nagar, Tirupati, Chittoor Dist. Now Tirupati Dist.,

వేలం ప్రకటన

పై దావా అమలు మనుపు షెడ్యూలును వాది పరం డిక్రీ బాకీ రాబట్టుకొనుటకుగాను క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 08/08/2024 తేదీన పై కనిన కోర్టు యందు ఉ॥ 10:30 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల మధ్య బహిరంగ వేలము వేయుదురు సదరు వేలంలో పాల్గొనదలచినవారు వేలం షెడ్యూలును, షరతులను పై కోర్టు యందు తెలుసుకొనవచ్చును.

SCHEDULE-A

(This property belongs to Jdr No.2 M.Reddeppa Naidu)-
In the Registration District of Chittoor - Sree Balaji Registration District Tirupati - Renigunta Sub District – Tirupati Rural Mandal, Tiruchanoor Group, Tiruchanoor Grama Panchayat, 13th Ward Present Padmavathipuram Grama Panchayat Srinivasapuram Residential Area - Tiruchanur Grama Lekka Dhakala - Patta NO.130 - Pymashi No.10 Survey No.242 Plot No. 176 Vacant Site Boundaries measurements is as follows **East:** Plot No.175 Site, **West:** Plot No.177 Site, **North:** Second Main Road, **South:** Plot No.245 Site. In between measuring East to West 40 Feet or 12.200 Meters and North to South 90 Feet or 27.450 Meters Total Extent of this vacant site 3600 Feet or 400 Sq. Yards site poora. Document No. 3096/2007.
D.Hr Value Rs.5,00,000/-
Field Assistant Value Rs.80,00,000/-

SCHEDULE-B

(This property belongs to Jdr No.7 K.Bhaskar Naidu) -
Chittoor District, Sri Balaji Registration District, Tirupati Sub District, Tirupati Urban Mandalam, No.29 Tirupati Grama Lekkha Dhakala, Chintalachenu area, Sarkaru Nanja Survey No.623/3(C) Poora Extent Acre 40-01 Cents Hectors 16.204 land, in this land government land Acre 5-00 Cents Hectors 2.025, Remaining Extent Acre 35-01 Cents Hectors 14.004 land, As per sub division Survey No.623/3C2 in this land Poojari Subba Reddy, Venkatamunireddy having extent Acre 1-81 cents Hectors 0.729 land, In this land vacant sites framed. Vacant site boundaries **East:** Road, **West:** Road, **North:** C.H.Prameelamma, Site Sold to K.Reddemma, **South:** S.Krishnakumar Reddy site. In between boundaries.. East West Northern side 91 Sq. Feet or 27.755 Meters East West Southern side 89 Sq. Feet or 27.145 Meters North South both sides 20 Sq. Feet or 6.100 Meters Extent: 1800 Sq. Feet or 200 Sq. Yards or 50 Ankanams site poora. Its not a assignment land. This site consists no constructions. Situated in Tirupati Municipal Limits.
Document No.722 / 2009
D.Hr Value Rs. 5,00,000/-
Field Assistant Value Rs.50,00,000/-
AUCTION DATE 08-08-2024

K.RAMESH BABU, Advocate,
18-18-17A, Sri Sai Nilyam, Madhura Nagar,
TIRUPATI. Cell: 94400 95932